batukammanews.com
TEL/2019/78873

# బతుకమ్మ

7 అక్టోబర్ 2026
బుధవారం

తాజా వార్తల సద్దిమూట

# వ్యవసాయ రంగానికి నాణ్యమైన నిరంతర విద్యుత్

### క్షేత్రస్థాయిలో సబ్ స్టేషన్‌లను పరిశీలించిన సీఈ నాగప్రసాద్





2 లో

వినియోగదారులు, రైతులకు నాణ్యమైన, విశ్వసనీయ విద్యుత్ సరఫరా అందించేందుకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని టీజీఎన్‌పీడీసీఎల్ సీఈ కమర్షియల్ ( వరంగల్) జి. నాగప్రసాద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం నిజామాబాద్ సర్కిల్ పరిధిలోని డిచ్‌పల్లి 220/132/33 కేవీ సబ్‌స్టేషన్‌తో పాటు 33/11 కేవీ సబ్‌స్టేషన్‌ను సిఈ కమర్షియల్ జి నాగ ప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్‌స్టేషన్లలోని అన్ని 33 కేవీ ఫీడర్ల లోడ్లు, విద్యుత్ సరఫరా పరిస్థితి, వోల్టేజ్ స్థాయిలను పరిశీలించి అధికారులతో సమీక్షించారు.

– డిచ్‌పల్లి/ భీంగల్, బతుకమ్మ

# నిరవధిక సమ్మెకు మున్సిపల్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు

### నిజామాబాద్ మేయర్‌కు ఉద్యోగుల సమ్మె నోటీసు
### ఈ నెల 8 నుంచి నిరసనకు పిలుపు



2 లో

తెలంగాణ రాష్ట్ర ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ పిలుపుమేరకు నిజామాబాద్ డిస్ట్రిక్ యూనిట్ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మెకు సిద్ధమౌతున్నారు. ప్రధానంగా మున్సిపాలిటీలో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ల కోసం గత నెల 22న శాంతియుత ధర్నా నిర్వహించిన విషయం తెల్సిందే. అయితే అధికారుల నుంచి ప్రభుత్వం నుంచి ఎలాంటి హామీ లభించకపోవడంతో నిరవధిక సమ్మె చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు మంగళవారం నిజామాబాద్ నగర మేయర్ ఉమారాణికి సమ్మె నోటీసును అందించారు. ఈ నెల 8న నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ధర్నాచౌక్ లో నిరసనతో ప్రారంభించి నిరవధిక సమ్మెకు పిలుపునిచ్చారు. తెలంగాణ వ్యాప్తంగా ప్రధానంగా నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో గత కొన్ని సంవత్సరాలుగా డైరెక్ట్ రిక్రూట్ మెంట్ లేక ఔట్ సోర్సింగ్ ప్రతిపాదికనే ఉద్యోగుల నియామకాలు జరుగుతున్నాయి.అందులో పారిశుద్ధ్య కార్మికులు, పారిశుద్ధ్య కార్మికేతరుల ఉద్యోగుల నియామకాలు అంతా ఔట్ సోర్సింగ్ ద్వారానే జరుగుతున్నాయి. దాదాపు దశాబ్ధ కాలంగా బల్దియాలో నియామకాలు నిలిచిపోవడంతో ఔట్ సోర్సింగ్ పద్దతిలో పని చేస్తున్న వారికి ఉద్యోగ భద్రత లేదు. రెగ్యులర్ ఉద్యోగులకు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల వేతన ఆంతర్యం చాలా ఉంది.

– నిజామాబాద్, బతుకమ్మ

# చికిత్స పొందుతూ చాయ్ వాలా సుధాకర్ మృతి








2 లో

కేసులు పెట్టి పోలీసులు వేధింపులకు పాల్పడుతున్నారని ఆత్మహత్యాయత్నం చేసిన సుధాకర్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందాడు. భీంగల్ పట్టణం కు చెందిన పొలాస సుధాకర్ స్థానికంగా చాయ్ హోటల్ నిర్వహిస్తున్నాడు. ఇటీవల కాలం లో సుధాకర్ పై పోలీస్‌లు అర్ధరాత్రి వరకు హోటల్ తెరిచి ఉంచుతున్నారు అని ఈ పెట్టి కేసులు నమోదు చేశారు.

– భీంగల్ , బతుకమ్మ

### ఓటు హక్కు పరిరక్షణ కోసం

# భారీ నిరసన

### ఎమ్మెల్యే మదన్ మోహన్

ఓటు హక్కు పరిరక్షణ, పారదర్శకమైన ఓటర్ల జాబితా, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి పట్టణంలోని అంబేద్కర్ చౌక్ వద్ద మంగళవారం భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ శ్రేణులు బ్లాక్ షర్టులు ధరించి పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ నిరసనను వ్యక్తం చేశారు.

– ఎల్లారెడ్డి, బతుకమ్మ




2 లో

# చికిత్స పొందుతూ చాయ్ వాలా సుధాకర్ మృతి



సోమవారం పోలీస్ స్టేషన్ రావాలని సమాచారం ఇచ్చారు. సోమవారం భీమ్ గల్ పోలీస్ స్టేషన్ వెళ్లిన సుధాకర్ కు కేస్ విషయం కోర్ట్ కు వెళ్లాలని సూచించారు పోలీస్ లు. దానితో మనస్తాపం చెందిన సుధాకర్ తనతో పాటు ప్లాస్టిక్ బాటిల్ లో తెచ్చుకున్న పెట్రోల్ పిఎస్ ఆవరణలో పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకొని ఆత్మహత్యాయత్నం చేసిన విషయం తెలిసిందే. స్థానికులు మంటలను అర్పి ఆసుపత్రి కి తరలించారు. తీవ్ర గాయాలైన సుధాకర్ ను ముందుగా జిజిహెచ్ నిజామాబాద్ కు అక్కడి నుంచి ప్రైవేట్ ఆసుపత్రికి తరలి?చారు. అక్కడ చికిత్స పొందుతూ సుధాకర్ మృతి చెందినట్టు ఆసుపత్రి అధికారులు తెలిపారు. ఈ ఘటనలో సుధాకర్ తన అత్మహత్య కు కారణం స్థానిక కిరాణా వ్యాపారి ఒత్తిడి తో పోలీస్ లు కేసులు పెట్టి వేడిస్తున్నారు అని తెలిపారు. కానీ ఆసుపత్రి లో సుధాకర్ మరో విధంగా స్టేట్మెంట్ ఇచ్చారు. దానితో ఈకేసులో పోలీస్ వేధింపులు కారణం కాదు అని సీపీ ప్రకటన జారీ చేసారు. బాల్కొండ ఏమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మాత్రం పోలీస్ వేధింపులు కారణం గా సుధాకర్ ఆత్మహత్య యత్నం చేసాడు అని ఆరోపించారు. ఇందుకు ఎస్ఐ తిరుపతి పై కేసులు నమోదు చేసి సస్పెండ్ చేయాలనీ డిమాండ్ చేసారు. మంగళవారం భీమ్ గల్ బంద్ కు పిలుపు నిచ్చారు.

## భీంగల్ బంద్ ప్రశాంతం...ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి హౌస్ అరెస్ట్

హోటల్ చిరు వ్యాపారి సుధాకర్ ఆత్మహత్య ను నిరసిస్తూ భీంగల్ పట్టణం లో వ్యాపారస్థులందరూ స్వచ్ఛందంగా తమ తమ దుకాణాలను మూసి ఉంచి బంద్ పాటించారు. భీంగల్ ఐక్య జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం నుంచి ఫ్లెక్సీలను ధరించి బంద్ పాటించారు.సుధాకర్ మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పోలీసుల వేధింపుల కారణంగా ఆత్మహత్య యత్నం చేసి చికిత్స పొందుతూ మృతి చెందిన చాయివాలా సుధాకర్ కు నివాళులార్పించాడానికి హైదరాబాద్ నుంచి బయలుదేరిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డిని హైదరాబాద్ తన నివాసంలో పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. చనిపోయిన మనిషిని కడసారి చూడటానికి కూడా వెళ్లనివ్వరా కనీసం చివరి చూపు చూసి నివాళులర్పించేందుకు వెళ్లే అవకాశం కూడా లేదా,ఇంత ఘోరమా పోలీసులు ఇంట్లో నుండి బయలుదేరుతుంటే పోలీసులు అడ్డుకోవడం అమానూషమని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే అన్నారు. మంగళవారం బాల్కొండ నియోజకవర్గంలోని భీమ్‌గల్ పోలీస్ స్టేషన్‌లో నిన్న ఆత్మహత్యాయత్నానికి పాల్పడి సుమారు 90 శాతం కాలిన గాయాలతో చికిత్స పొందుతూ మృతి చెందిన పోలాస సుధాకర్‌కు నివాళులర్పించేందుకు బయలుదేరిన ప్రశాంత్ రెడ్డిని పోలీసులు హైదరాబాద్‌లోని ఆయన నివాసం వద్ద ముందస్తుగా అడ్డుకున్నారు. భీమ్‌గల్ వెళ్లకుండా తనను అడ్డుకున్న పోలీసులను ఉద్దేశించి వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా పాలన అని చెప్పుకుంటున్న ప్రభుత్వం.. ఒక ప్రజా ప్రతినిధిని తన ఇంటి నుంచి బయటకు వెళ్లనివ్వకుండా నిర్బంధించడం ఏంటి? పోలీస్ స్టేషన్‌లో పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడి,చివరకు ప్రాణాలు కోల్పోయిన వ్యక్తిని కడసారి చూడటానికి కూడా వెళ్లనివ్వకపోవడం దారుణమని అన్నారు. పోలాస సుధాకర్ ఏ రాజకీయ పార్టీకి చెందిన వ్యక్తి కాదని, ఒక సాధారణ కుటుంబానికి చెందిన వ్యక్తిగా చిన్న టీ స్టాల్ నిర్వహించుకుంటూ జీవనం సాగించేవారని ఆయన పేర్కొన్నారు. ?ఒక సామాన్య వ్యక్తి పోలీస్ స్టేషన్‌లో ఆత్మహత్యాయత్నం చేసుకొని తీవ్రంగా కాలిన గాయాలతో ప్రాణాలు కోల్పోయిన ఘటనపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. తన నియోజకవర్గానికి చెందిన వ్యక్తి మృతి చెందడంతో కుటుంబ సభ్యులను పరామర్శించి, మృతదేహానికి నివాళులర్పించేందుకు మాత్రమే తాను వెళు న్నానని,అయినప్పటికీ పోలీసులు తనను ఇంటి వద్దే అడ్డుకోవడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఈ ఘటనకు దారితీసిన పరిస్థితులపై ప్రభుత్వం నిష్పక్షపాతంగా విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అతని కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్ గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## జీజీహెచ్ మార్చురీ వద్ద తీవ్ర ఉద్రిక్తత

నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మార్చురీ వద్ద తీవ్ర ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. భీంగల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆత్మహత్యాయత్నంకు పాల్పడి చికిత్స పొందుతూ మృతి చెందిన పోలాస సుధాకర్ మృతదేహాన్ని మంగళవారం బీజేపీ నాయకులు జీజీహెచ్ మార్చురీలో సందర్శించి నివాళ్ళర్పించారు. అనంతరం పోలీసుల తీరుపై మండిపడ్డ బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్, బీజేవైఎం నాయకులు ఆమందు విజయ్, కార్పొరేటర్ల బొబ్బిలి వేణు, సుధీర్ లను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో వారు మార్చురీ వద్ద ఆందోళనకు దిగడంతో పోలీసులు వారిని అరెస్టు చేసి తీసుకెళ్తుండగా బీజేవైఎం నాయకులు పోలీస్ వాహనాల ఎదుట బైటాయించారు. దీంతో పోలీసులు బీజేవైఎం , కార్పొరేటర్లను సైతం అరెస్టు చేసి నగరంలోని 6వ టౌన్ కు తరలించారు.



# నిరవధిక సమ్మెకు మున్సిపల్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు

### నిజామాబాద్ మేయర్ కు ఉద్యోగుల సమ్మె నోటీసు

### ఈ నెల 8 నుంచి నిరసనకు పిలుపు

ఈ నేపథ్యంలో పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ద్వారా జారీ చేయబడిన జీవో ఎం.ఎస్.నం.52(2018) ప్రకారం అమలు చేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల గ్రూప్ ద్వారా వేతనాలు చెల్లింపులతో తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత జీవో ప్రకారం ఏడుగురు కార్మికులకు ఒక గ్రూప్ ఏర్పాటు చేసి వారికే గ్రూప్ అటెండెన్స్ ద్వారా వేతనాల చెల్లింపులు జరుగడం ఇబ్బందిగా మారిందన్నారు. రాష్ట్రంలో ఇతర ఏ శాఖలో లేని విధంగా కేవలం మున్సిపాలిటీలోనే గ్రూప్ విధానంతో వేతనాలు చెల్లింపులు జరుగడం కార్మికులకు కొత్త కష్టాలు తెస్తుందని వాపోతున్నారు. ప్రధానంగా బల్దియాలో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ఆందోళనలో ప్రధాన డిమాండ్ జీవో 52ను రద్దు చేయాలని, కార్పొరేషన్ ద్వారానే వేతనాలు ఇవ్వాలనేది తెరపైకి తీసుకువచ్చారు. ప్రతి నెల 1 నుంచి 5వ తేదిలోపు వేతనాలు ఇవ్వాలని కోరుతున్నారు. బల్దియాలో పని చేస్తూ చనిపోయిన కార్మికుల కుటుంబ సభ్యులకు కారుణ్య నియామక వయస్సును 40 సంవత్సరాల నిబంధనను తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. గత నెలలో కార్పొరేషన్ అధికారులకు తమ డిమాండ్లపై వినతి పత్రం సమర్పించినా స్పందన లేకపోవడంతోనే నిరవధిక సమ్మెకు పిలుపునిచ్చినట్లు తెలిపారు. గత నెలలో ఒక రోజు బల్దియా కార్మికులు ఆందోళన చేస్తేనే మున్సిపాలిటీ అస్తవ్యస్తం అయింది. ఒకవేళ వారు నిరవధిక సమ్మె చేస్తే సమ్మె మాత్రం పరిస్థితి చేయి దాటిపోయే అవకాశం ఉంది. ప్రభుత్వం, అధికార యంత్రాంగాలు ఔట్ సోర్సింగ్ కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని ప్రతిపాదన ప్రజల వద్దకు చేరనుంది



# వ్యవసాయ రంగానికి నాణ్యమైన నిరంతర విద్యుత్

అనంతరం నిజామాబాద్ సర్కిల్ పరిధిలోని ఎస్పీఎం విభాగం, ప్రైవేట్ ఎస్ పి ఎం షెడ్లను పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా పరిస్థితి, పరికరాల పనితీరు, నిర్వహణ అంశాలను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. భీమ్‌గల్ 220/132/33 కేవీ సబ్‌స్టేషన్, 33/11 కేవీ సబ్‌స్టేషన్, భీమ్‌గల్‌లోని ప్రైవేట్ ఎస్ పిఎం షెడ్‌ను,ఆర్మూర్ డివిజన్‌లోని ఎస్ పిఎం షెడ్‌ను పరిశీలించి విద్యుత్ సరఫరా, పరికరాల పనితీరు, నిర్వహణ అంశాలను సమీక్షించారు. వ్యవసాయ సీజన్ కొనసాగుతున్న నేపథ్యంలో వ్యవసాయానికి అందుతున్న విద్యుత్ సరఫరాను నిరంతరం పర్యవేక్షించాలని, రైతులకు ఎలాంటి అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ అందేలా చర్యలు చేపట్టాలని సీఈ సూచించారు. ఫీడర్ల పై పెరుగుతున్న లోడ్ లను ముందుగానే గుర్తించి అవసరమైన సాంకేతిక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విఫలమైన డీటీఆర్‌లను గుర్తించిన వెంటనే ప్రత్యామ్నాయ డీటీఆర్‌లను ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరాను త్వరితగతిన పునరుద్ధరించాలని అధికారులకు సూచించారు. విఫలమైన ట్రాన్స్‌ఫార్మర్లను ఆలస్యం లేకుండా మరమ్మతులు చేయించి తిరిగి వినియోగంలోకి తీసుకురావాలని, అవసరమైన చోట కొత్త ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. 33 కేవీ ఫీడర్ల లోడ్లు, సబ్‌స్టేషన్ల పనితీరు, డీటీఆర్‌ల స్థితిగతులను ప్రతిరోజూ పర్యవేక్షిస్తూ విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సీఈ నాగప్రసాద్ స్పష్టం చేశారు. క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ రైతులు, వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సేవలు అందించాలని సూచించారు. ఈ పరిశీలనలో ఎస్ ఈ ఆపరేషన్ నిజామాబాద్ పి.వి. రాజేశ్వరరావు పాల్గొన్నారు.

# ఓటు హక్కు పరిరక్షణ కోసం భారీ నిరసన

పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఆదేశాల మేరకు కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ నేతృత్వంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైన హక్కు అని, అర్హులైన ఏ ఒక్కరి ఓటు హక్కు కూడా తొలగిపోకుండా చూడాల్సిన బాధ్యత ఎన్నికల వ్యవస్థపై ఉందని అన్నారు. ఓటర్ల జాబితా ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఉండాలని డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కు పరిరక్షణ, పారదర్శకమైన ఓటర్ల జాబితా, ప్రజాస్వామ్య పరిరక్షణ లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ఈ పోరాటాన్ని కొనసాగిస్తుందని నాయకులు తెలిపారు. ఈ భారీ నిరసన కార్యక్రమంలో ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్, ఎల్లారెడ్డి నియోజకవర్గం లోని 8 మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వివిధ విభాగాల అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు,ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# సర్ ప్రక్రియను నిలిపివేయాలి

## ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : దేశవ్యాప్తంగా జరుగుతున్న సర్ ప్రక్రియను వెంటనే ఆపివేయాలి అలాగే భారత ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తన పదవికి తక్షణమే రాజీనామా చేయాలని ఇండియా కూటమి, వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో మోపాల మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, సీపీఐ, సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు కంజర భూమయ్య, వేల్పూర్ భూమయ్య,?వేల్పూర్ కిషన్లు మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న సర్ ప్రక్రియకు సంబంధించిన ప్రజల్లో పలు సందేహాలు ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయన్నారు. ఎన్నికల కమిషన్ లో అవకతవకలు జరిగినట్టు బయట పౌర సమాజానికి విషయం తెలిసినదేనని, ఈ సందర్భంలో ఎస్ ఐ ఆర్ ని నిలిపివేస్తూ ఎన్నికల కమిషన్ లో అవకతవకలకు పాల్పడిన జ్ఞానేశ్ కుమార్ ను వెంటనే తొలగించాలి, ఆయన తన పదవికి వెంటనే రాజీనామా చేయాలని కాంగ్రెస్??సిపిఐ?సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీలు కేంద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సర్ ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని మరియు ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసం, పారదర్శకత,?నిష్పక్షపాత, భావన మరింత బలపడే విధంగా అవసరమైన చర్యలు చేపట్టాలని కోరుతున్నామన్నారు. అలాగే ఎన్నికల సంఘం పనితీరుపై మా పార్టీకి ఉన్న అభ్యంతరాలను పరిగణలోకి తీసుకొని ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని మా పార్టీల తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఎన్నికల కమిషనర్ పనితీరుపై సుప్రీంకోర్టు న్యాయమూర్తి తో ఎన్నికల కమిషన్ లో జరిగిన అవకతవకలపై న్యాయ విచారణ చేయించాలని, ప్రజాస్వామ్య విలువలు, ఓటు హక్కు పరిరక్షణకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వానికి కోరారు. ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ నాయకులు అగ్గు చిన్నయ్య, సిపిఐ నాయకులు అడికె రాజేశ్వర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వేల్పూర్ కిషన్, కంజర సాయిలు, బాబు, నర్సింపల్లి సాయిలు, వేల్పూర్ గంగారాం, వేల్పూర్ రమేష్, సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# భార్య ఆత్మహత్య కేసులో భర్తకు ఐదేళ్ల కఠిన జైలుశిక్ష

నిజామాబాద్ లీగల్,బతుకమ్మ :భార్య ఆత్మహత్య చెసుకోవడానికి కారకుడైన భర్తకు ఐదు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధిస్తూ నిజామాబాద్ సెషన్స్ జడ్జి జీవిఎన్ భారత లక్ష్మీ మంగళవారం తీర్పు చెప్పినట్లు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ధర్పల్లి రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. పిపి తెలిపిన వివరాలుప్రకారం ఇందల్వాయి మండలం చంద్రాయన్ పల్లి గ్రామానికి చెందిన వేముల సాయిలు డిచ్పల్లి గ్రామ వాస్తవ్యురాలు మనోజ కు 2016 వ సంవత్సరంలో వివాహం జరిగింది. పెళ్ళిలో ఎలాంటి నగదు వరకట్నం లేకుండా పెళ్లి నిర్వహించుకున్నారు. కొన్నాళ్ళకు నగదు వరకట్నం కావాలని సాయిలు భార్య మనోజ ను మానసిక,శారీరక చిత్రహింసలకు గురి చేసేవాడు. "భార్యను ఉద్దేశించి నువ్వు చనిపోతే నేను మరొక పెళ్లి చేసుకుంటే నగదు కట్నం డబ్బులు వస్తాయని భాధలకు,హింసకు గురి చేసేవాడు.భర్త పెట్టె చిత్రహింసలు భరించలేని ఆమె చంద్రాయన్ పల్లి గ్రామ శివారులోని పెద్ద పోషవ్వ గుడి దగ్గర వేప చెట్టుకు 2024 అక్టోబర్13 న ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది." డిచ్పల్లి సర్కిల్ పోలీస్ ఇన్స్పెక్టర్ కోర్టులో దాఖలు చేసిన చార్జీషీట్ అదారంగా సాక్షుల వాంగ్మూలాలు నమోదు చేసిన సెషన్స్ జడ్జి భారత లక్ష్మీ ధ్రువీకరించుకున్న పత్రాలు,వస్తుగత సాక్ష్యాలు మార్క్ చేసిన అనంతరం ముద్దాయి వేముల సాయిలుపై నేర నిరూపణ అయినట్లు నిర్ధారిస్తు తీర్పు వెలువరించారు. భారతీయ న్యాయ సంహిత లోని సెక్షన్ 85 వరకట్న వేధింపులకు గాను మూడు సంవత్సరాల జైలుశిక్షతో పాటు వేయి రూపాయల జరిమానా విధించారు. ఆత్మహత్య చేసుకోవడానికి కారకుడైనందున సెక్షన్ 108 ప్రకారం ఐదు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష వేయి రూపాయల జరిమానా విధిస్తూ సెషన్స్ జడ్జి భారత లక్ష్మీ తీర్పు చెప్పారు.



# రూ.14 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి





కమ్మర్ పల్లి, బతుకమ్మ : మానాల గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు రాష్ట్ర ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రభుత్వ సలహాదారులు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి,నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి అన్నారు. కమ్మర్పల్లి మండలం మానాల గ్రామంలో సుమారు రూ.14 కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు, నాయకులకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. మానాల గ్రామం ఎదుర్కొంటున్న సాగు,?తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. తాత్కాలికంగా నీటి ఎద్దడి నివారణకు తక్షణమే అవసరమైన నీటి సౌకర్యాన్ని కల్పించేందుకు కృషి చేస్తామని, సూరమ్మ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయిన అనంతరం లిఫ్ట్ ద్వారా మానాలకు సాగు,తాగునీటిని అందించి దీర్ఘకాలికంగా నీటి సమస్యను పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. రైతులు సంప్రదాయ పంటలతో పాటు పంటల మార్పిడిపై దృష్టి సారించాలని ఎమ్మెల్యే సూచించారు. తక్కువ పెట్టుబడితో స్థిరమైన,అధిక ఆదాయం వచ్చే పంటల వైపు రైతులు మొగ్గు చూపాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా పామ్ ఆయిల్ సాగు ద్వారా రైతులకు అధిక ఆదాయం లభించే అవకాశం ఉన్నందున ఈ పంట వైపు రైతులు మారాలని సూచించారు. పామ్ ఆయిల్‌కు అవసరమైన మార్కెట్,?ప్రాసెసింగ్ సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావడంలో భాగంగా నందిపేట్ మండలం లక్కంపల్లి సెజ్ ప్రాంతంలో పామ్ ఆయిల్ ఆధారిత పరిశ్రమను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పరిశ్రమలు,?వ్యవసాయ రంగం అనుసంధానంతో స్థానిక రైతులకు మార్కెట్ సౌకర్యం, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. మహిళలను కోటీశ్వరులుగా చేసే దిశగా ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలోని మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేసే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిందని, ఇప్పటివరకు సుమారు రూ.12 వేల కోట్లను ఆర్టీసీకి చెల్లించిందని పేర్కొన్నారు. మహిళలను కేవలం ప్రయాణికులుగా కాకుండా భవిష్యత్తులో ఆర్టీసీ బస్సులకు యజమానులుగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు. మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు మెరుగైన మార్కెట్ కల్పించేందుకు హైదరాబాద్‌లోని శిల్పారామంలో ప్రత్యేక స్టాళ్లను ఏర్పాటు చేసి, విలువ ఆధారిత పద్ధతిలో ఉత్పత్తులను విక్రయించే అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. మహిళల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యతనిస్తూ గతంలో రూ.5 లక్షలుగా ఉన్న ఆరోగ్య శ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచామని వెల్లడించారు. యువతకు ఉద్యోగ భరోసా కల్పించిన ప్రజా ప్రభుత్వం గత ప్రభుత్వాలు ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయకుండా నిరుద్యోగులను ఇబ్బందులకు గురిచేశాయని ఎమ్మెల్యే విమర్శించారు

## సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి...

### – ఇండియా కూటమి నేతల డిమాండ్...

రుద్రూర్, బతుకమ్మ : రాజ్యాంగ, ప్రజా స్వా మ్య విరుద్ధంగా బీజేపీకి అను కూలంగా వ్యవ హరిస్తున్న భారత ఎన్ని కల ప్రధానాధికారి జ్ఞానేష్ కుమా ర్ వెం టనే రాజీనామా చేయా లని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇండియా కూటమి నేతలు డిమాండ్ చేశారు. మంగళవారం రుద్రూర్ మండల కేంద్రంలో ఇండియా కూటమి నేతలు జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్వతంత్రంగా పని చేయాల్సిన భారత ఎన్నికల సంఘం ప్రధానాధికారి బీజేపీకి ఏజెంటుగా మారారని ఆరోపించారు. ఎస్ఐఆర్ పేరుతో బీజేపీ వ్యతిరేక ఓట్లను తొలగిస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణలో సుమా రు 92 లక్షల ఓట్లను వివిధ కారణాలతో తొలగించారన్నారు. ముస్లిం మైనారిటీ, ఆదివాసి గిరిజనులు, క్రిస్టియన్ల అడల్ట్ అధికంగా గల్లంత య్యాయని పేర్కొన్నారు. తొలగించిన ఓట్లను వెంటనే పునరుద్ధరిం చాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇందూరు చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షు లు తోట అరుణ్ కుమార్, సర్పంచ్ ఇందూరు సునీ త చంద్రశేఖర్, ఉప సర్పంచ్ నిస్సార్, రాణంపల్లి సర్పంచ్ కొండల వాడి శంకర్, జహి రాబాద్ పార్లమెంటు దిశ కమిటీ మెంబర్ నడిపింటి నగేష్, నాయకులు పత్తి రాము, పార్వతి ప్రవీణ్, కర్క అశోక్, మాజీ ఎంపీటీసీ గౌస్, కాసుల మహేష్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, సీపీఎం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సర్ ప్రక్రియను నిలిపివేయాలి

## డిచ్ పల్లి ఎమ్మార్వోకు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ వినతి

డిచ్ పల్లి, బతుకమ్మ : దేశవ్యాప్తంగా జరుగుతున్న సర్ ప్రక్రియను వెంటనే ఆపివేయాలని, అలాగే భారత ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తన పదవికి తక్షణమే రాజీనామా చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం డి చ్ పల్లి మండల కార్యాలయంలో తహసీల్దార్ కి మెమోరండం అందజేశారు.ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి గంగాధర్, వాసరి సాయినాథ్ లు మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న సర్ ప్రక్రియకు సంబంధించిన ప్రజల్లో పలు సందేహాలు ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయన్నారు.ఎన్నికల కమిషన్ లో అవకతవకలు జరిగినట్టు బయట పౌర సమాజానికి విషయం తెలిసినదే. ఈ సందర్భంలో ఎస్ ఐఆర్ ని నిలిపివేస్తూ ఎన్నికల కమిషన్ లో అవకతవకలకు పాల్పడిన జ్ఞానేశ్ కుమార్ ను వెంటనే తొలగించాలని,ఆయన తన పదవికి వెంటనే రాజీనామా చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కోరుతుందన్నారు. ఈ నేపథ్యంలో సర్ ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని, ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసం, పారదర్శకత, నిష్పక్షపాత భావన మరింత బలపడే విధంగా అవసరమైన చర్యలు చేపట్టాలని కోరుతున్నామన్నారు. అలాగే ఎన్నికల సంఘం పనితీరుపై ప్రజలకు ఉన్న అభ్యంతరాలను పరిగణలోకి తీసుకొని ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని మా పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఎన్నికల కమిషనర్ పనితీరుపై సుప్రీంకోర్టు న్యాయమూర్తి తో ఎన్నికల కమిషన్ లో జరిగిన అవకతవకలపై న్యాయ విచారణ చేయించాలని, కావున పై అంశాలకు సంబంధిత ఉన్న అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రజాస్వామ్య విలువలు, ఓటు హక్కు పరిరక్షణకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి కోరారు.ఈ కార్యక్రమంలో రోహిత్, సంజయ్, లోకేష్, పప్పి, గంగామణి తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి ఎల్ఓసి మంజూరు..


CHIEF MINISTER'S OFFICE

రుద్రూర్, బతుకమ్మ : రుద్రూర్ గ్రామానికి చెందిన డెంగేవార్ వెంకటేష్ గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబా దులోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న మాజీ సొసైటీ చైర్మన్ పత్తి రాము బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి బాధితుడు వెంకటేష్ కు సీఎం సహాయనిది ద్వారా రూ. 5 లక్షల ఎల్ ఓ సి మంజూరు చేయించారు. దీంతో బాధిత కుటుంబీకులు ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డికి, మాజీ సొసైటీ చైర్మన్ పత్తి రాముకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## వృద్ధురాలిని దోచిన నకిలీ పోలీసులు



బోధన్, బతుకమ్మ: పోలీసులమని నమ్మించి వృద్ధురాలిని ఇద్దరు అగంతకులు దోచేశారు. ఈ సంఘటన నిజామాబాద్ జిల్లాబోధన్ పట్టణంలో శివారులోని బైపాస్రోడ్డులో జరిగింది. బోధన్ మండలం సాలంపాడ్ చెందిన తిరుపతమ్మ అనే వృద్ధురాలు మరో మహిళతో కలిసి టీవీఎస్ మోపెడ్ పైబోధన్ లోని ఆసుపత్రికి వెళ్తున్నారు. పట్టణ శివారులోని బైపాస్ రోడ్ లోని దాబా సమీపంలో ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి వృద్ధురాలు, మహిళ వెలుతున్న వాహనాన్ని ఆపి వేశారు. తాము పోలీసులమని బంగారంవేసుకుని రాకూడదని బైపాస్ కు దొంగలు సంచారం ఉంది దారిదోపిడికి పాల్పడుతున్నారని నమ్మించారు. వృద్ధురాలి మెడలో ఉన్నరెండున్నర తులాల బంగారం చైన్, 6 తులాలబంగారు గాజులు ,పర్సు ఇస్తే కవర్ లో పెట్టి జాగ్రత్త పరుస్తామని మహిళల ను నమ్మించారు. తిరుపతమ్మ తన ఒంటి మీద ఉన్న నగలు, నగదుఉన్న పర్సును ఇవ్వగా మహిళలకు ఖాళీ కవర్ ను మడత పెట్టి ఇచ్చిఅందులోనే బంగారు నగలు, నగదు ఉంది అక్కడనుంచి ఉడాయించారు. తిరుపతమ్మఆసుపత్రికి చేరుకున్న కవర్ ను గమనించగా పర్స్ తో పాటు అందులో ఉన్న బంగారు ఆభరణాలు, రూ 2వేల నగదు సైతం కనిపించకపోవడంతో వృద్ధురాలు అక్కడ కుప్పకూలిపడిపోయింది. వెంటనే బోధన్ పట్టణ పోలీసులు సమాచారం అందించగా ఎస్ హెచ్ ఓ వెంకటనారాయణపోలీసులు బలగాలతో గాలింపు చర్యలు చేపట్టారు.

## లంచం తీసుకుంటూ దొరికిన పంచాయతీ కార్యదర్శి, కారోబార్



సిద్దిపేట, బతుకమ్మ :సిద్దిపేట జిల్లాలో జక్కాపూర్ పంచాయతీ కార్యాలయంలో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. మంగళవారం పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి బి. అరుణ, కాంట్రాక్ట్ కరోబార్ దాసరి సంతోష్ 15 వేల లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. గ్రామంలో రెండు ఇళ్ల మ్యుటేషన్ ఫైల్ ప్రాసెస్ కోసం రూ.20 వేల లంచం డిమాండ్ చేసి రూ.15 వేలు తీసుకుంటుండగా రెడ్హ్యాండెడ్గా పట్టుకున్న ఏసీబీ అధికారులు. కారోబార్ సంతోష్ వద్ద లంచం సొమ్ము స్వాధీనం చేసుకొని ఇద్దరినీ అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచనున్న అధికారులు. లంచం డిమాండ్ చేస్తే ఏసీబీ టోల్ఫ్రీ 1064కు ఫిర్యాదు చేయండి అని అధికారులు కోరారు.

## బీజేపీ కిసాన్ మోర్చా సైకిల్ యాత్ర విజయవంతం

### బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో చేపట్టిన 9 రోజుల సైకిల్ యాత్ర మంగళవారంతో దిగ్విజయంగా ముగిసింది. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, రైతులకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన యాత్ర ముగిసిందన్నారు. తొమ్మిది రోజుల పాటు అవిశ్రాంతంగా సైకిల్ యాత్రలో పాల్గొని రైతుల సమస్యలపై పోరాడిన కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షులు తిరుపతి రెడ్డికి, కిసాన్ మోర్చా జిల్లా నాయకులను జిల్లా పార్టీ కార్యాలయంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి శాలువాలతో ఘనంగా సన్మానించారు.



# సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ కోసం మార్కెట్ గిడ్డంగిని పరిశీలన

### సదుపాయాలు కల్పించాలని అధికారులకు ప్రభుత్వ సలహాదారులు ఆదేశం





నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన, పోషకాహారంతో కూడిన అల్పాహారంను అందించేందుకు ప్రభుత్వ భాగస్వామ్యంతో హరే కృష్ణ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ కోసం నవీపేట మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ గిడ్డంగిని మంగళవారం సాయంత్రం ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులతో కలిసి పరిశీలించారు. సెంట్రలైజ్డ్ కిచెన్ ఏర్పాటుకు గిడ్డంగి భవనం అన్ని విధాలుగా అనుకూలంగా ఉందని క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా నిర్ధారించారు. సుమారు 70 వేల మంది విద్యార్థినీ విద్యార్థులకు దీని ద్వారా అల్పాహారం అందించడం జరుగుతుందని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. విద్యార్థులు ఉదయం ఆకలితో తరగతి గదులకు రాకుండా.. వారికి నాణ్యమైన, పోషకాహారంతో కూడిన అల్పాహారం అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్కూల్ బ్రేక్ఫాస్ట్ కార్యక్రమం ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. ఇందులో భాగంగానే తెలంగాణ ప్రభుత్వం, హరే కృష్ణ మూవ్మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ల భాగస్వామ్యంతో పెద్ద ఎత్తున సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ను ఏర్పాటు చేయడం జరుగుతోందని తెలిపారు. విద్యార్థులకు ఉదయమే పోషకాహారంతో కూడిన అల్పాహారం అందించడం ద్వారా వారి ఏకాగ్రత, జ్ఞానాత్మక సామర్థ్యం, తరగతి గది భాగస్వామ్యం మెరుగుపడేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. విద్యార్థుల హాజరు,సమయపాలన,విద్యా పనితీరు మెరుగుపడేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని అన్నారు. సెంట్రలైజ్డ్ కిచెన్ ద్వారా రోజుకు 70 వేల మంది విద్యార్థులకు అల్పాహారం అందించే అవకాశం కలుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల బాలబాలికలకు ఈ బ్రేక్ఫాస్ట్ సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో ఇడ్లీ, దోశ, పూరీ, బోండా, సాంబార్ తయారు చేసే మిషన్లు ఏర్పాటు చేయనున్నారని, ఇక్కడి నుండే ఆయా ప్రభుత్వ బడులు, కళాశాలలకు అల్పాహారం సరఫరా అవుతుందని వివరించారు. పాత్రలు శుభ్రం చేసే మిషన్లు, పాల కేంద్రం, ఆహార పదార్థాల టెస్టింగ్ ల్యాబ్, కూరగాయలు కట్ చేసే మిషిన్లు, కూరగాయలు కడిగే మిషన్లు, చట్నీ పౌడర్ తయారీ యంత్రాలను వినియోగిస్తూ పరిశుభ్రమైన నాణ్యతతో కూడిన అల్పాహారం అందిస్తారని అన్నారు. వేల సంఖ్యలో విద్యార్థులకు ఒకే విధమైన నాణ్యతతో, పరిశుభ్రమైన అల్పాహారం అందించడమే కేంద్రీకృత వంటశాలల ఉద్దేశమని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని సెంట్రలైజ్డ్ కిచెన్ కోసం అవసరమైన విద్యుత్, నీటి వసతి, రోడ్డు సౌకర్యం వంటి అన్ని సదుపాయాలను సత్వరమే సమకూర్చాలని ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. విద్యార్థుల ప్రయోజనాలతో ముడిపడి ఉన్న అంశం అయినందున అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలని సూచించారు. వీరి వెంట రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, అదనపు కలెక్టర్ భుజంగరావు, ఆర్డీఓ రాజేంద్ర కుమార్, డీఆర్డీఓ సాయన్న, ట్రాన్స్ కో ఎస్.ఈ రాజేశ్వర్, ఆర్.డబ్ల్యూ.ఎస్ ఈ.ఈ రాకేష్, మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి, రాష్ట్ర గీతా పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు శేఖర్ గౌడ్, నిజామాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నగేష్ రెడ్డి,తహసీల్దార్ వెంకటరమణ తదితరులు ఉన్నారు.

# రోప్ వే కొరకు ఖిల్లా రామాలయ పరిశీలన

### పర్వతమాల పథకం అమలుకు అడుగులు

### అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ ప్రతిపాదనతో కదిలిన యంత్రాంగం





నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : రాష్ట్రంలోనే చారిత్రక కట్టడమైన ఇందూరు ఖిల్లా రామాలయ అభివృద్ధి కి అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారా యణ అనేకసార్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లారు. ఇటీవల కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, గజేంద్ర సింగ్ షెకావత్ ను కలిసి ఖిల్లా రామాలయ అభివృద్ధికి పర్వతమాల పథకాన్ని అమలు చేయాలని కోరారు. ప్రధానంగా పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు 180 కోట్లతో రోప్వే తో పాటు అభివృద్ధి చేయాలని కోరారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసి అందజేశారు. సానుకూలంగా స్పందించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మొదటి అడుగు వేశాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు రోడ్లు భవనాల శాఖ అధికారులు మంగళవారం ఖిల్లా రామాలయాన్ని పరిశీలించారు. దేశంలోనే ప్రముఖ రోప్ వే కంపెనీ అయిన సీఆర్ఎస్ ప్రతినిధులు ఆలయ పరిసరాలను పూర్తిగా పరిశీలించారు. త్వరలోనే ఇందుకు సంబంధించిన డీపీఆర్ ను సిద్ధం చేయనున్నట్లు వెల్లడించారు. మోనో కేబుల్, బై కేబుల్, జిగ్ జాగ్, ట్రై కేబుల్ ఉంటాయని, ఇక్కడి పరిసరాలకు అనుగుణంగా డీపీఆర్ సిద్ధం చేస్తామన్నారు. ఆర్అండ్ బీ డీఈ మోహన్, రోప్ వే కంపెనీ ప్రతినిధి తన్మయ్ రాయ్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల వేతనాల చెల్లింపులో ప్రతి నెల లక్షల రూపాయల స్కాం

### మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మోటూరీ శ్రీకాంత్



కామారెడ్డి, బతుకమ్మ : కామారెడ్డి పట్టణంలోని మున్సిపల్ పరిధిలో పని చేసే పారిశుధ్య కార్మికులకు చెల్లించే వేతనాల్లో లక్షల రూపాయల స్కాం జరిగిందని బీజేపీ కౌన్సిలర్లు ఆరోపించారు. మంగళవారం బీజేపీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మోటూరి శ్రీకాంత్ మాట్లాడుతూ పట్టణంలో నూతన పాలకవర్గం ఏర్పాటైనప్ప టి నుండి అభివృద్ధి మాట తరువాత కానీ కనీసం వార్డుల్లో పారిశుధ్య సమస్య తీర్చాలని, గత 8నెలలుగా అన్ని పార్టీల కౌన్సిలర్ లు సర్వ సభ్య సమావేశాలలో విన్నవించుకున్న ఎలాంటి పురోగతి లేదని అన్నారు. గత వారం ఉదయం హాజరు సమయంలో బీజేపీ కౌన్సిలర్ల బృందం ఉదయం వెళ్లగా అక్కడ పని చేసే సిబ్బందికి, హాజరు పట్టికలో వేసిన హాజరుకి సంబంధం లేదని, జీతాల చెల్లింపులో కూడా అవకతవకలు జరుగుతున్నాయని అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. పారిశుధ్య కార్మికుల వేతనాలు చెల్లించే 35 గ్రూపులకు చెల్లించిన వేతనాల విషయంలో అనుమానంతో మంగళవారం ఉదయం కార్మికులను వివరాలు అడిగి తెలుసుకోగా మున్సిపల్ నుండి గ్రూపులకు చెల్లించిన వేతనానికి కార్మికులకు చెల్లించిన వేతనానికి చాలా తేడా ఉన్నదని అన్నారు. వేతనాలు చెల్లించే గ్రూపులో లేని వారికి చెక్ పవర్ ఉండటం,?చెక్ పవర్ ఉన్న వారు చేతి వాటం చూపడం, ?వేతనాలు చెల్లించేటప్పుడు కోతలు విధించడం వంటివి అనేక అనుమానాలకు తావిస్తుందని అన్నారు. పూర్తి స్థాయి శానిటేషన్ ఇన్స్పెక్టర్ లేకపోవడం వల్ల ఇంచార్జీల కారణంగా డబ్బులు అవకతవకలు జరుగుతున్నాయని, వాటర్ వర్క్స్ విభాగం, ఎలక్ట్రిసిటీ ఉద్యోగులు, కార్యాలయ సిబ్బంది విషయంలో కూడా అనేక అనుమానాలు ఉన్నాయని అన్నింటి విషయంలో విచారణ చేపట్టాలని కలెక్టర్ , ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. నిజాలు నిగ్గు తేలాల్సిన అవసరం ఉందని ప్రతి నెల లక్షల రూపాయలు దారి మళ్లుతున్నాయని, ప్రజా ధనం దుర్వినియో గం అయితే బీజేపీ చూస్తూ ఊరుకోదని అన్నారు.

# పిసిపిఎన్ డిటి చట్టాన్ని బలోపేతం చేద్దాం





## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రాజశ్రీ

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : జిల్లా వైద్య ఆరోగ్య శాఖలోని పి సి పి ఎన్ డి టి చట్టాన్ని బలోపేతం చేయడానికి సమీక్ష సమావేశాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.రాజశ్రీ మంగళవారం తన ఛాంబర్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్వో మాట్లాడుతూ ఒక టీం వర్క్ గా పని చేస్తూ ఈ చట్టాన్ని? ఎం టి పీ చట్టాన్ని బలోపేతం చేయాలని అన్నారు. ప్రతి స్కానింగ్ సెంటర్ ను తనిఖీ చేయడం, ఆడిట్ చేయడం జరగాలని, ముగ్గురు జిల్లా ఉపవైద్యాధికారులు, ప్రోగ్రాం అధికారి ప్రతిరోజు ఒక్కొక్కరు మూడు సెంటర్లను తనిఖీలు చేయాలన్నారు. వైద్యశాఖ తో పాటు పోలీసు లీగల్ రెవెన్యూ స్వచ్ఛంద సేవా సంస్థలను స్కానింగ్ సెంటర్లో తనిఖీల్లో భాగస్వామ్యం చేయాలని అన్నారు . గర్భస్థ పూర్వక వ్యవస్థ పిండలింగ నిర్ధారణ పరీక్షలు నిషేధ చట్టంపై విస్తృతమైన అవగాహన, ప్రతి సంవత్సరం కలిగించాలన్నారు. జిల్లాలో 1325 స్కానింగ్ సెంటర్లలో వారి యొక్క రిజిస్ట్రేషన్, రెన్యువల్ ను అప్డేట్ చేయాలన్నారు. ప్రతి స్కానింగ్ సెంటర్ లో ప్రతినెల 5వ తేదీలోపు రిపోర్టులను ఇవ్వాలని, ప్రతినెల ఆడిట్ చేయాలని అర్హత లేని వైద్యుల ద్వారా స్కానింగ్ కోసం రిఫర్ చేయ రాదన్నారు. జిల్లా జడ్జి ఆధ్వర్యంలో ఈనెల 24 , 31వ తేదీలలో ప్రభుత్వ వైద్యులకు లీగల్ అంశాలపై అవగాహన కలిగించడం జరుగుతుందన్నారు. ఈ నెల 13వ తేదీన బోధన్ డివిజన్లోని వైద్యులందరికీ పి సి పి ఎన్ డి పి యాక్టు పై అవగాహన నిర్వహించడం జరుగుతుందన్నారు. టీమ్ మెంబర్స్ అందరూ పి సి పి ఎన్ డి టి యాక్ట్ పై అవగాహన కలిగి ఉండాలని ప్రతి స్కానింగ్ సెంటర్లో రికార్డులను ఐదు సంవత్సరాల వరకు ఉంచాలని కనీసం రెండు సంవత్సరాల వరకు భద్రపరచాలన్నారు. ప్రతి ఆసుపత్రి నుండి డెలివరీలు, వ్యాధులు ఒక టీకాలు, సి సెక్షన్ నోటిఫై ఏబుల్ వ్యాధులపై సమాచారాన్ని ప్రతినెల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పంపించాలన్నారు. జిల్లాలో పురుష నిష్పత్తి తక్కువగా ఉన్న మండలాల్లో ముఖ్యంగా బీమ్ గల్, డంకేశ్వర్, ఇందల్వాయి, కమ్మర్పల్లి, పెగడపల్లి, పోతంగల్ లాంటి మండలాల్లో విస్తృతంగా పిసిపి ఎన్డిటి యాక్ట్ పై అవగాహన కలిగించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపవైద్యాధికారులు డాక్టర్ విద్య డాక్టర్ రవీందర్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సుప్రియ, డాక్టర్ శిఖర, డాక్టర్ నవ్య, డాక్టర్ వెంకన్న, డాక్టర్ అజ్మల్, డాక్టర్ కీర్తన హెచ్ ఈ ఈ ఓ జాహిద్ హఫీజ్, ఎస్ ఓ రాజేశ్వర్, డి హెచ్ ఈ లు వేణుగోపాల్, వెంకటేశ్వర్లు, హెచ్ ఇ ఓ లు సురేష్ కుమార్, గోవర్ధన్, సాయి, సి హెచ్ ఓ నాగరాజు పాల్గొన్నారు.

# అహ్మద్ బి.ఎడ్. కళాశాలలో ఘనంగా బతుకమ్మ, బోనాలు తీజ్ సంస్కృతిక వేడుకలు

భిక్కనూరు బతుకమ్మ:భిక్కనూరు మండల కేంద్రంలోని అహ్మద్ బి.ఎడ్. కళాశాలలో మంగళవారం బతుకమ్మ, బోనాల మరియు తీజ్ పండుగలను పురస్కరించుకుని సాంస్కృతిక వేడుకలు ఘనంగా సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకుల ఆధ్వర్యంలో విద్యార్థినులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని వేడుకకు ప్రత్యేక శోభ తీసుకొచ్చారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగ సందర్భంగా విద్యార్థినులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి చుట్టూ తిరుగుతూ సంప్రదాయ పాటలు పాడుతూ ఆడిపాడారు. అదేవిధంగా బోనాల పండుగ లో భాగంగా బోనం ఎత్తుకుని పోతురాజుల నృత్యాలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు ఉత్తర భారతీయ సంప్రదాయమైన తీజ్ పండుగ ను



కూడా ఇందులో భాగంగా చేసుకోవడం విశేషం మహిళల ఐక్యత సోదరభావాన్ని చాటేలా తీజ్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అనీఫ్ పాషా మాట్లాడుతూ.. విద్యార్థులకు చదువుతో పాటు మన సంస్కృతి సంప్రదాయాలపై



అవగాహన కల్పించడమే ఈ వేడుకల ఉద్దేశం బతుకమ్మ, బోనాలు మన తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకలు అలాగే తీజ్ పండుగ దేశంలోని భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతుంది. ఇలాంటి వేడుకల ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత ఐక్యత పెరుగుతాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం అధ్యాపక బృందం విద్యార్థినులు సిబ్బంది ఉన్నారు.

# బస్వాపూర్ లో ఘనంగా జల్ జీవన్ సర్టిఫికెట్ల పంపిణీ

## 20 మంది మహిళలకు ఉపాధి బాట

భిక్కనూరు,బతుకమ్మ గ్రామీణ మహిళలు స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయాలనే సంకల్పంతో జల్ జీవన్ మరియు ఉమెన్ ఎంపవర్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో బస్వాపూర్ గ్రామంలో 30 రోజుల పాటు నిర్వహించిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ విజయవంతంగా ముగిసింది. శిక్షణ పూర్తి చేసుకున్న 20 మంది మహిళలకు మంగళవారం సర్టిఫికెట్లను ఘనంగా పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ పద్మ స్వామి గారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మహిళలకు సర్టిఫికెట్లను అందజేశారు ఈ సందర్భంగా సర్పంచ్ పద్మ స్వామి మాట్లాడుతూ... మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి. కుట్టు శిక్షణ వంటి నైపుణ్యాలు వారి జీవన ప్రమాణాలను పెంచుతాయి. ఈ శిక్షణ ద్వారా మహిళలు ఇంటి వద్దనే ఉంటూ కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలబడవచ్చు అని అన్నారు. జల్ జీవన్ మరియు ఉమెన్ ఎంపవర్మెంట్ సొసైటీ కామారెడ్డి జిల్లా కో-ఆర్డినేటర్ లావణ్యమాట్లాడుతూ మా సొసైటీ ద్వారా మహిళలకు కేవలం కుట్టు మిషన్ మాత్రమే కాదు స్కిల్ డెవలప్మెంట్ ఉపాధి అవకాశాలపై నిరంతర అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం టైలరింగ్ లో మంచి బిజినెస్ ఉంది కాబట్టి మహిళలు ఈ శిక్షణను ఉపయోగించుకుని తమ జీవనోపాధిని



పెంపొందించుకోవాలి ఫ్యామిలీ పరంగా ఎలాంటి లోటు లేకుండా చూసుకోవచ్చుఅని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మండల టైలరింగ్ ట్రైనర్ మమతగ్రామ మహిళలు సొసైటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శిక్షణ పొందిన మహిళలు తమకు ఈ అవకాశం కల్పించిన సొసైటీకి కృతజ్ఞతలు తెలిపారు.

# 12న రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయాలి

## – బిఎల్ ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : కేంద్ర ప్రభుత్వం నిర్వహించనున్న జనగణనలో సమగ్ర కుల గణన చేపట్టాలని అక్టోబర్ 12న సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాద్ లో రాష్ట్ర స్థాయి రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని బిఎల్ ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్ కోరారు. మంగళవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ లో గల బహుజన లెఫ్ట్ ఫ్రంట్ బిఎల్ ఎఫ్ జిల్లా కార్యాల యంలో విలేకరుల సమావేశంలో దండి వెంకట్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్వహించే జనగణ లో కుల గననన, తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన కామారెడ్డి బిసి డిక్లరేషన్, చేవేళ్ల ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్, వరంగల్ రైతు డిక్లరేషన్ హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. అక్టోబర్ 12న ఉదయం 10:30 గంటలకు సుందరయ్య విజ్ఞాన కేంద్రం,సోయాబ్ హాల్,హైదరాబాద్ లో జరిగే సమావేశానికి అధ్యక్షత కామ్రేడ్ నల్లా సూర్యప్రకాష్, విశ్రాంత ఐఏఎస్ అధికారి చిరంజీవులు, ముఖ్య వక్తలు ఎంసీపీఐయూ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ గాదగోని రవి,బహుజన క మ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి పర్వతాలు, ఇతర ప్రముఖులు పాల్గొం టారన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బిఎల్ ఎఫ్ జిల్లా కన్వీనర్లు కె.శ్రీనివాస్,కె. మధుల , జిల్లా నాయకులు మోసిన్, హైమద్ హుస్సేన్ పాల్గొన్నారు.

# జోరుగా బెల్ట్ షాపుల నిర్వహణ

## పాటించుకొని ఎక్సైజ్, పోలీస్ అధికారులు.

## యదేచ్చగా బెల్ట్ షాపుల్లో నే చిటింగులు.

## పల్లెటూర్లలో సైతం మత్తు కు చిత్తవుతున్న యువత.

పిట్లం బతుకమ్మ. పిట్లిమ్లు రోజురోజుకు బెల్ట్ షాపుల నిర్వహణ మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది. భరించాల్సిన ఎక్సైజ్ పోలీసు అధికారులు సైతం వాటి వంక కూడా చూడకపోవడం సోచనీయం. మద్యం షాపుల నుండి యదేచ్చగా బెల్ట్ షాపుల నిర్వహణ కోసం రోజుకు లక్షల రూపాయలలో మండలంలోని ప్రతి గ్రామానికి మద్యం తరలుతున్న వాటిని నివారించాల్సిన అధికారులు చేతులు ఎత్తివేయడంతో బెల్ట్ షాపుల నిర్వాహకులకు వరంగా మారింది. మండలంలోని చిన్నచిన్న గ్రామాలలో యువత సైతం మత్తుకు బానిసరవడంతో మహిళలు అనేక ఇబ్బందులు పడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఒకవైపు జిల్లా స్థాయి అధికారి ఆదేశాలకు నిర్వహిస్తున్న డాబా హోటల్లో సైతం సిట్టింగ్లను పోలీసు అధికారులు నిలిపివేశారు. కానీ మండల కేంద్రంలోని బెల్ట్ షాపులలో ఉదయం 5 గంటల నుండి రాత్రి వరకు సిట్టింగులు నిర్వహిస్తున్న అధికారులు మాత్రం చూసి చూడకపోవడం విమర్శలకు తావిస్తోంది. బెల్ట్ షాపుల నిర్వహణ కొరకు వైన్స్ నిర్వాహకులు అధికార్లకు మామూలు ఇస్తున్నారనే ఆరోపణలు సైతం మండల కేంద్రంలో ఉన్నాయి. డాబా ఓటర్ల నిర్వహణపై కేసులు చేసిన అధికారులు మరి బెల్టు షాపుల నిర్వాహకులపై ఎందుకు కేసులు చేయడం లేదు అర్థం కావడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా మండల కేంద్రంతో పాటు పల్లెటూర్లలో కొనసాగుతున్న బెల్ట్ షాపుల నిర్వహణపై అధికారులు ఋతుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంత అవుతుందని మండల ప్రజలు కోరుతున్నారు.

# లంచంతీసుకున్న ఎస్ టి ఓ సీనియర్ అకౌంటెంట్ను అరెస్ట్ చేసిన ఏసీబీ



వెబ్ డెస్క్, బతుకమ్మ: ప్రభుత్వ ఉద్యోగికి సంబంధించిన మెడికల్ లీవ్, రావాల్సిన అలవెన్సులు బిల్లు చేయడానికి లంచం తీసుకుని ట్రెజరీ కార్యాలయం సీనియర్అకౌంటెంట్ ఏసీబీకి చిక్కారు. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట సబ్ డివిజన్ ట్రెజరీకార్యాలయం సీనియర్ అకౌంటెంట్ కందాడ వేంకటయ్య ఒక ఉద్యోగి కి సంబంధించిన ఖజానా ద్వారాబిల్లు క్లియరెన్స్ కోసం రూ.25 వేలు లంచం డిమాండ్ చేశారు. సదరు ఉద్యోగి ఆగస్టు 14నరూ. 3 వేల ను నగదు రూపంలో, 18 న 22 వేలు యూపీఏ నుంచి నగదును తన ఖాతా లోకి బదిలీచేయించుకున్నాడు. కాని పని చేయకుండా వేధించడంతో ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశారు. బాధితుడు ఇచ్చిన ఆధారాలతో మంగళవారం ఎస్ టి ఓ సీనియర్ అకౌంటెంట్ వేంకటయ్య ను అరెస్ట్చేసి నాంపల్లిలోని ఏసీబీ కోర్టులో హాజరు పరిచారు. న్యాయస్థానం రిమాండ్ విధించినట్లుఎసిబి అధికారులు తెలిపారు.

## సిఈసి జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలి



నందిపేట్ బతుకమ్మ. నిజామాబాద్ జిల్లా డిసిసి సూచనలతోఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి ఆదేశాలతొ డొంకే శ్వర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బాపురావు గారి ఆధ్వర్యంలో భారీగా ర్యాలీ నిర్వహించి సీఈసి జ్ఞనేష్ కుమార్ రాజీనామా చేయాలని దిష్టిబొమ్మ దహనం చేసి ర్యాలీ గా వెళ్లి తాసిల్దార్ కు మెమోరాండం అందించారు ఈ కార్యక్రమంలో డొంకేశ్వర్ మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ఉపాధ్యక్షులు, డొంకేశ్వర్ మండల సర్పంచ్ లు , ఉప సర్పంచ్ లు, గ్రామ అధ్యక్షులు, సొసైటీ చైర్మ న్లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 9న రైతుల ధర్నా

పిట్లం:బతుకమ్మ, పిట్లం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా లో ఈ నెల 9న రైతులు ధర్నా నిర్వహిస్తున్నట్లు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అన్నారం వెంకటరామిరెడ్డి విలేకరుల సమావేశంలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ మాజీ సీఎం చంద్రశేఖర రావు పది సంవత్సరాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉచిత కరెంటును సరఫరా చేసిన ఘనత కెసిఆర్ ను గుర్తు చేశారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సరఫరా చేసే సమయాల్లో కోతలు విధిస్తున్నారని పంటలు ఎండిపోతున్న కరెంటు సరఫరా చేయలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి సమయాల్లోనే కెసిఆర్ గుర్తుకు వస్తున్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు విజయ్, వాసరి రమేష్, శ్రీనివాస్ రెడ్డి, రేమతుల్లా, నర్సా గౌడ్, ప్రతాప్ రెడ్డి లు పాల్గొన్నారు.



## ఎర్రవల్లి భూములపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్షా



హైదరాబాద్, బతుకమ్మ :సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లి, శివారు వెంకటాపురం గ్రామాల భూములకు సంబంధించిన అంశంపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా రెండు గ్రామాల పరిధిలో జరిపిన సర్వే వివరాలను అధికారులు వివరించారు.సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లి గ్రామ పరిధిలో సర్వే నంబర్ 325లో రికార్డుల ప్రకారం మొత్తం 388 ఎకరాల భూమి ఉండగా, రెవెన్యూ అధికారుల సర్వేలో 343 ఎకరాలు మాత్రమే ఉన్నట్లు గుర్తించిన విషయాన్ని తెలిపారు. ఆ సర్వే నంబర్‌లో 45 ఎకరాల భూమి కనిపించడం లేదని చెప్పారు. ఆ గ్రామాల పరిధిలో లెక్కలోకి రాని 45 ఎకరాల భూమి ఎక్కడుందో తేల్చాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఆ మేరకు లెక్కలోకి రాని భూమిని గుర్తించడానికి ఎర్రవల్లి, శివారు వెంకటాపురం గ్రామాల్లో సర్వే నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు.భూముల సరిహద్దుల్లో ఉన్న కుటుంబ సభ్యులకు చెందిన భూముల రెవెన్యూ రికార్డులు సమర్పించాలని నోటీసులు జారీ చేయనున్నారు. సర్వే నంబర్ 325లో ఉన్న భూమిని స్థానిక అర్హులైన రైతులకు పంపిణీ చేయాలని నిర్ణయించారు. సర్వే నంబర్ 325లో తెలంగాణ ఉద్యమంలో అమరులైన వారి కుటుంబాల కోసం తెలంగాణ అమరవీరుల కాలనీ నిర్మించాలని సమావేశంలో ముఖ్యమంత్రి ఆదేశించారు. తెలంగాణ అమరవీరుల కాలనీలో అమరుల కుటుంబాలకు ఇళ్ల స్థలాలు కేటాయించి, అన్ని సౌకర్యాలతో కాలనీ ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. కాలనీ నిర్మాణ బాధ్యతలను గృహ నిర్మాణ శాఖకు అప్పగించాలని చెప్పారు. జూన్ 2 తేదీలోగా అమరవీరుల కాలనీ నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు.

# రెవిన్యూ శాఖలో అవినీతి ఊడలు ...

- ప్రతీ పనికి ఓ రేటు...
- వసూలు చేసిన సొమ్ములో కింద నుంచి పైవరకు వాటాలు..
- ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ కొరకు రూ. 10,000 లంచం డిమాండ్..
- రెవిన్యూ శాఖలో మితి మీరుతున్న కంప్యూటర్ ఆపరేటర్ ఆగడాలు..
- ప్రభుత్వాలు మారినా..

తీరుమారని రెవెన్యూ శాఖ...



రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : ప్రభుత్వాలు ఎన్ని వచ్చినా.. పాలకులు ఎంత మంది మారినా.. రెవెన్యూ శాఖలో అవినీతికి మాత్రం అడ్డుకట్ట పడడంలేదు. ఏ పని జరగాలన్నా ఆయా ఉద్యోగుల స్థాయిని, సంబంధిత పనిని బట్టి లంచం డిమాండ్ చేయడం ఆనవాయితీగా మారింది. అవినీతి నిరోధక శాఖ దాడుల్లోపట్టుబ డుతున్నా, కేసులు నమోదు అవుతున్నా.. లంచాలు తీసుకోవ డానికి మాత్రం వెనుకాడడం లేదు. రుద్రూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహించే ఓ కంప్యూటర్ ఆపరేటర్ ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ కొరకు ఓ బాధితురాలి వద్ద నుండి రూ. 10,000 లంచం డిమాండ్ చేశారని రుద్రూర్ గ్రామానికి చెందిన ఓ బాధితురాలు ఆరోపించారు. ఆ కంప్యూటర్ ఆపరేటర్ ఆగడాలు రోజు రోజుకు మితిమీరుతున్నాయి. వివిధ పనుల నిమిత్తం కార్యాల యాలనికి వచ్చిన ప్రజల వద్ద నుండి లంచం అడుగుతున్నారని, లంచం లేనిదే పని జరగడం లేదని పలువురు బాధితులు ఆరోపిస్తున్నారు. గతంలో కూడా ఆ కంప్యూటర్ ఆపరేటర్ డబ్బులు వసూలు చేస్తున్న వ్యవహారంలో పలుమార్లు ఫిర్యాదులు వచ్చిన, ఈ విషయం పై తహసీల్దార్ కు విన్నవించిన కూడా తహసిల్దార్ స్పందించలేదని బాధితులు వాపోయారు. ప్రతి పనికి ఓ రేటు నిర్ణయించి, డబ్బులు దండుకుంటున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మొత్తం మీద రెవెన్యూ శాఖలో అవినీతి ఊడలు బలంగా నాటుకుపోయాయి. పట్టాదారు పాసు పుస్తకాల జారీ, భూ బదలాయింపు, భూ రికార్డుల్లో తప్పుల సవరణ, వారసత్వ ఆస్తి బదలాయింపు (మ్యుటేషన్), వివిధ రకాల ధ్రువపత్రాల జారీ.. ఇలా రెవెన్యూ పరంగా ఏ పని జరగాలన్నా డబ్బులు ఇవ్వాల్సిందే. ఇలా రెవిన్యూ శాఖలో అవినీతి కుంటుపడుతోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రెవెన్యూ శాఖలో విధులు నిర్వహిస్తున్న కంప్యూటర్ ఆపరేటర్ పై తగిన చర్యలు తీసుకోవాలని పలువురు బాధితులు కోరారు

## ఆలూర్‌లో తెలంగాణ గ్రామీణ బ్యాంకు శాఖ ప్రారంభం



ఆలూర్, బతుకమ్మ : గ్రామీణ ప్రాంత ప్రజలకు మరింత చేరువగా బ్యాంకింగ్ సేవలను అందించాలనేలక్ష్యంతో ఆలూర్ మండల కేంద్రంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ నూతన బ్రాంచ్‌ను మంగళవారం బ్యాంకు చైర్మన్ ప్రతాప రెడ్డి,డిఆర్డిఓ సాయన్న, రీజినల్ మేనేజర్ రంజిత్ వారణాసి,సర్పంచ్ ముక్కెర విజయ్, శాఖ మేనేజర్ నాగరాజు కలిసి బ్యాంకు శాఖను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ఎంతో ఉపయోగకరమని, గ్రామీణ ప్రాంత ప్రజలకు బ్యాంకింగ్ సేవలను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా తెలంగాణ గ్రామీణ బ్యాంకు సేవలను విస్తరిస్తున్నట్లు తెలిపారు. రైతులు, మహిళా సంఘాలు, చిన్న వ్యాపారులు, ఉద్యోగులు, వివిధ వర్గాల ప్రజలకు పొదుపు ఖాతాలు, రుణాలు, డిజిటల్ బ్యాంకింగ్ తదితర సేవలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు పేర్కొన్నారు.ఆలూర్ మండల కేంద్రంలో నూతన శాఖ అందుబాటులోకి రావడంతో స్థానిక ప్రజలు బ్యాంకింగ్ సేవల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గనుందని తెలిపారు. ఖాతాదారులు బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు చైర్మన్ ప్రతాపరెడ్డి, డి ఆర్ డి ఓ సాయన్న, ఏజీఎం రంజిత్ వారణాసి,ఆలూరు శాఖ బ్రాంచ్ మేనేజర్ నాగరాజ్, సర్పంచ్ ముక్కెర విజయ్, గగుపల్లి సర్పంచ్ గంగాధర్, మాజీ సర్పంచ్ కల్లెం మోహన్ రెడ్డి,ఎస్ఎంఓ అజయ్ కుమార్, ఎస్ ఎం బి అనిల్ కుమార్, క్యాషియర్ ప్రిన్స్,వి డి సి అధ్యక్షులు మగ్గిడి సూర్య రెడ్డి,వార్డ్ సభ్యులు,ఐకెపి సిబ్బంది, ఖాతాదారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిగ్రస్తులు పౌష్టికాహారాన్ని తీసుకోవాలి:

ఇందల్వాయి,బతుకమ్మ :క్షయ వ్యాధిగ్రస్తులు చికిత్స సమయంలో పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖఅధికారి డాక్టర్ రాజశ్రీ తెలిపారు. టీబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగ తిరుమల మెడికల్ అకాడమీ వ్యవస్థాపకులు పరమేశ్వర్ రెడ్డి సహకారంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇందల్వాయి పరిధిలోగల డిచ్పల్లి మరియు ఇందల్వాయి మండలంలోని క్షయ వ్యాధిగ్రస్థులకు 50 కిట్లను అందజేయడం జరిగింది. క్షయ వ్యాధితో బాధపడుతున్న రోగులు సమయానుకూలంగా మందులు వేసుకోవాలని వాటితో పాటే పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం వల్ల క్షయ వ్యాధి తొందరగా నయం అవుతుందని, అన్ని స్వచ్ఛంద సంస్థలు కార్పొరేట్ సంస్థలు ఇలా పోషక కిట్లను ఇవ్వడానికి ముందుకు రావాలని వైద్యాధికారి డా శ్రీశ్రీ సుశాంత్ రెడ్డి సూచించారు. క్షయ వ్యాధి లేని సమాజాన్ని నిర్మించాలని అందుకు సమాజం యొక్క సహకారం అవసరమని తెలిపారు. ప్రతి ఒక్కరూ క్షయ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అడ్మిస్టేటింగ్ ఆఫీసర్ సుమన్ కుమార్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సి.సి నాగరాజ్, ఆరోగ్య బోధకులు వెంకటేశ్వర్లు, ఎన్. ఎచ్. ఎం.ప్రోగ్రాం ఆఫీసర్ విశాల రాణి,పి. ఎచ్. ఎన్. మేరమ్మ ఆరోగ్య పర్యవేక్షకులు సమాధానం,దేవపాల, టీ. బి. ఎస్. టీ. ఎల్. ఎస్ పద్మ ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు......



## మాదిగ హక్కుల దండోరా కామారెడ్డి జిల్లా కన్వీనర్ గా సుంకరి శ్రీనివాస్





కామారెడ్డి, బతుకమ్మ :కామారెడ్డి జిల్లా మాదిగ హక్కుల దండోరా కన్వీనర్ గా సుంకరి శ్రీనివాస్ ను నియమించడం జరిగిందని మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు రేగుంట సునీల్ అన్నారు. మంగళవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆర్ .అండ్. బి గెస్ట్ హౌస్ లో మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు రేగుంట సునీల్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రేగుంట సునీల్ మాట్లాడుతూ చట్టసభలో మాదిగ జనాభా దమాషా ప్రకారం మాదిగలకు రావలసిన న్యాయమైన వాటా దక్కడం లేదని గత పార్లమెంట్లో, రాజ్యసభ స్థానాలలో మాదిగలకు అవకాశం రాలేదని గుర్తు చేశారు.చట్ట సభల్లో మాదిగల ప్రాతినిత్యాన్ని పెంచడానికి త్వరలో భర్తీకానున్న గవర్నర్ కోట ఎమ్మెల్సీ స్థానంలో పెద్దోళ్ల డాక్టర్ అయినా డాక్టర్ పెరుమానుల రామకృష్ణ కి అవకాశం ఇచ్చి పెద్దల సభలకు పంపాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. కామారెడ్డి జిల్లా కన్వీనర్ గా సుంకరి శ్రీనివాస్ ను నియమించడం జరిగిందని, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా సుంకపాక చంద్రం ,మహిళా విభాగం జిల్లా అధ్యక్షులుగా దొమ్మటి లలిత ,జిల్లా ఉపాధ్యక్షులుగా మెట్టు సావిత్రి, నియమించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ సమన్వయకర్త అందేల భవానిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు సుంకపాక చంద్రం, ఉమ్మడి జిల్లా మహిళా ఇన్చార్జి ఆదరి సరిత, నాయకులు సాయిలు, కొండి రవి, సావిత్రి, శ్రీనివాస్,మార్క్, శేఖర్ పాల్గొన్నారు.

# బీసీ బిడ్డను పొట్టన పెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం.

### బీయర్ఎస్ రాష్ట్ర నాయకులు రాజారామ్ యాదవ్

ఆర్మూర్, బతుకమ్మ :భీమ్ గల్ ఎస్సై తిరుపతి చాయివాల పొలాస సుధాకర్ ను డబ్బుల కోసం వేధించడం వల్లే తాను ఆత్మహత్య యత్నం చేశాడని, అలాంటి ఎస్సైని ప్రభుత్వం విచారణ జరిపి విధుల నుండి డిస్మిస్ చెయ్యాలని బీయర్ఎస్ సీనియర్ నాయకులు, రాష్ట్ర బీసీ నాయకులు రాజారామ్ యాదవ్ డిమాండ్ చేశారు. సుధాకర్ కు నివాలార్పించకుండా, అంత్యక్రియల్లో పాల్గొనకుండా మాజీ మంత్రి , బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డిని హౌస్ అరెస్ట్ చేయడం దుర్మార్గమని, ఖండించిన ఆయన ప్రెస్ తో మాట్లాడారు. తనను భీమ్ గల్ ఎస్సై తిరుపతి డబ్బుల కోసం వేదించడం మూలాన్నే తాను ఆత్మహత్య యత్నం చేసానని సుధాకర్ మరణ వాంగ్మూలం ఇవ్వడం జరిగిందన్నారు. ఇలాంటి ఎస్సైని ఉద్యోగం నుండి డిస్మిస్ చేసి, అరెస్ట్ చేయాలన్నారు. మృతుడి కుటంబానికి ప్రభుత్వం రూ.25 లక్షల పరిహారం ఇవ్వాలన్నారు. భీమ్ గల్ మునిసిపాలిటీ కేంద్రంలో దేవాంగ కులానికి చెందిన బిసి బిడ్డ, చిరు వ్యాపారి అయిన సుధాకర్ పోలీస్ స్టేషన్ లో ఆత్మహత్య చేసుకొని మరణించడం అత్యంత బాధకమన్నారు. కాంగ్రెస్ పాలన లో బీసీ చిరు వ్యాపారులకు ఆత్మ హత్యలే శరణ్యం అయ్యాయని, ప్రజాపాలన పేరిట రజాకార్ల



పాలనను రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకు వచ్చిందని ఆయన విమర్శించారు. తన నియోజకవర్గంలోని వ్యక్తి చివరి చూపుకు నోచుకోకొండ ఎమ్మెల్యేను పోలీసులు అడ్డుకోవడం అవామనీయ చర్య అని ఆయన ఖండించారు. గతంలో ప్రశాంత్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిజామాబాదు సీపీ భీమ్ గల్ ఎస్సై పై చర్యలు తీసుకొని ఉంటే సుధాకర్ ప్రాణాలు దక్కేవని రాజారామ్ యాదవ్ గుర్తు చేశారు. తిరుపతి ఎస్సై ధన దాహనికి, కాంగ్రెస్ పార్టీ నాయకుల అవినీతికి బిసి బిడ్డ సుధాకర్ బలి అయ్యాడని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే తిరుపతి ని డిస్మిస్ చేసి, మృతుడి కుటుంబానికి ఎక్స్గ్రేషియా ఇచ్చి, మృతుడి కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సుధాకర్ మృతికి కాంగ్రెస్ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించు కుంటుందని ఆయన హెచ్చరించారు.

# నగరంలో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు

### నిఖిల్ సాయి హోటల్‌లో కాలం చెల్లిన ఆహార పదార్థాల గుర్తింపు గ్లామర్ హోటల్ సీజ్








ఇందూర్, బతుకమ్మ :నిజామాబాద్ నగరంలో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేపట్టారు. మంగళవారం నగరంలోని నిఖిల్ సాయి హోటల్, మున్సిపల్ కాంప్లెక్స్ లో గల గ్లామర్ హోటల్ , కంఠేశ్వర్ బైపాస్ రోడ్డులోని మిస్టర్ పోటేల్ మీట్ మెట్ ను మంగళవారం సాయంత్రం తనిఖీలు చేశారు. హోటల్ నిఖిల్ సాయి ఇంటర్నేషనల్ హోటల్ లో అపరిశుభ్రమైన వంటగది, సరికాని నిల్వ పద్దతులు, అధిక బొద్దింకల బెడద, ఆహార పదార్థాలకు ఫంగస్ పట్టగడం, కాలం చెల్లిన ఆహార పదా ర్థాలు లభ్యమయ్యాయి. తిలక్ గార్డెన్ కాంప్లెక్స్ లోని హోటల్ గ్లామర్ లో ఉడికించిన మాంసాన్నినిల్వ చేయడం, వంటగదిలోని పని ప్రదేశం, స్టౌవ్ లు అపరిశు భ్రంగా ఉన్నట్లు గుర్తించారు. దీంతో హోటల్ ను అధికారులు సీజ్ చేశారు. అలాగే కంఠేశ్వర్ బైపాస్ రోడ్డులోని మెస్సర్స్ రిజువనేట్ హోటల్స్ (మిస్టర్ పొట్టేల్ మీట్ మేట్) లో ఆహార పదార్థాలల్లో కీటకాల వ్యాప్తి, గడువు ముగిసిన ఆహార పదార్థాలు, సరికాని నిల్వ పద్ధతులు, డాక్యుమెంటేషన్ లేకపోవడం వంటివి గుర్తించారు.

# సుధాకర్ ది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే..!

### సుధాకర్ కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి.

### సుధాకర్ మృతికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.

### తనను హైదరాబాద్‌లో హౌస్ అరెస్ట్ చేయడం ప్రభుత్వ పిరికిపంద చర్య

### మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

హైదరబాద్, బతుకమ్మ

భీమ్ గల్‌లో చిరు వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న పొలాస సుధాకర్ పోలీసుల వేధింపులు తాళలేక పోలీస్‌స్టేషన్ ఆవరణలోనే ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకుని, చికిత్స పొందుతూ మృతి చెందడం అత్యంత విషాదకరమని, ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఆరోపించారు. సుధాకర్ మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ప్రెస్ తో మాట్లాడుతూ తనకు పోలీసులు ఇబ్బందులు పెడుతున్నారని సుధాకర్ కాలిన గాయలతో స్వయంగా చెప్పిన సంగతి తెలిసిందే కాగా చావుబతుకుల మధ్య ఉన్న వ్యక్తి చేసిన ఆరోపణలను కూడా పట్టించుకోకుండా పోలీసుల ప్రమేయం లేదని జిల్లా పోలీస్ అధికారి సీపీ అనడం బాధ్యతరహిత్యం" అని ఆయన అన్నారు. అవినీతి పరుడైన భీమ్ గల్ ఎస్సై తిరుపతి ని సీ పీ వెనకేసుకొస్తున్నాడన్నారు. సుధాకర్ మృతదేహాన్ని సందర్శించి, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు బాల్కొండ నియోజకవర్గానికి వెళ్తున్న తనను హైదరాబాద్‌లోని నివాసంలోనే పోలీసులు హౌస్ అరెస్ట్ చేయడం ప్రభుత్వ పిరికిపంద చర్య అని, ఇది ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని, వేముల అన్నారు. నేను ఏదైనా పార్టీ కార్యక్రమానికి వెళ్లడం లేదు, నా నియోజకవర్గానికి చెందిన ఒక చిరు వ్యాపారి చనిపోయాడని ఆ కుటుంబాన్ని పరామర్శించడానికి, చివరి చూపు చూడటానికి వెళు తున్నాను. నన్ను హైదరాబాద్‌లోనే ఎందుకు నిర్బంధించారు? అక్కడికి వెళ్లిన తర్వాత అక్కడ ఆపవచ్చు, అవసరమైతే అక్కడే అరెస్ట్ చేయవచ్చు. హైదరాబాద్‌లోనే హౌస్ అరెస్ట్ చేయాల్సిన అవసరం ఏమొచ్చింది?" అని ఆయన పోలీసులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల ప్రభుత్వానికి పలు డిమాండ్లు చేసారు..మృతుడు సుధాకర్ కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, భీమ్ గల్ ఎస్సై తిరుపతిపై హత్యయత్నం కేసు నమోదు చేసి విధుల నుంచి



తొలగించాలని,కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి,కుటుంబానికి తక్షణ ఆర్థిక, న్యాయ సహాయం అందించాలన్నారు. సుధాకర్ కుటుంబానికి న్యాయం జరిగే వరకు మేము ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటం కొనసాగిస్తామని , తొందర్లోనే ఎస్సై తిరుపతి పై హ్యూమన్ రైట్ కమిషన్ కు ఫిర్యాదు చేస్తామని ప్రశాంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# రోస్టర్ పాయింట్‌లలో తేడా వస్తే రేవంత్ సర్కార్‌తో యుద్ధమే

### ...ఎస్సీ వర్గీకరణలో మాదిగలకు జనాభా ప్రకారం వాటా దక్కలేదు.

### ...ఎస్సీ రిజర్వేషన్లు పెంచాలి, జనాభా దామాషా ప్రకారం మాదిగల వాటా 15% ఇవ్వాలి.

### ... కుల వివక్షత నిర్మూలన కోసం సామాజిక న్యాయం కోసం మాలలు కలిసి రావాలి

### – ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ' పద్మశ్రీ ' మంద కృష్ణ మాదిగ.

హైదరాబాద్, బతుకమ్మ : ఎస్సీ వర్గీకరణ చట్టంలో రోస్టర్ పాయిం ట్లను సవరించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్రలు చేస్తే వాటిని ఎదుర్కోవడానికి మాదిగ విద్యార్థులు సిద్ధంగా ఉన్నారని రేవంత్ రెడ్డి ప్రభుత్వంతో తాడోపేడో తెల్చుకోవడానికి యుద్ధానికి సిద్ధమవుతామని ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ హెచ్చరించారు.

మంగళవారం సాయంత్రం ఉస్మానియా యూనివర్సిటీలో ఆర్ట్స్ కళాశాల ముందు ఎంఎస్ ఎఫ్ ప్రతినిధుల జాతీయ సదస్సు డా.సి హెచ్ సోమశేఖర్ మాదిగ అధ్యక్షతన జరిగింది.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చట్టం అమల్లోకి తీసుకువచ్చిన నాడే మాదిగలకు జనాభా ప్రాతిపదికన తగిన వాటా రాలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్పష్టం చేయడం జరిగిందని అన్నారు. అసెంబ్లీలో 2026 జనాభా లెక్కలు వచ్చాక ఎస్సీ రిజర్వేషన్లను పెంచుతాం , ఆ ప్రకారం దామాష ప్రకారం అన్ని కులాలకు రిజర్వేషన్లు పంచుతామని





రేవంత్ రెడ్డి హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. నేడు ఆ హామీని తక్షణమే నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణపై ఏకసభ్య కమిషన్ నియమించడం, మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేయడం, ఆ తర్వాత వర్గీకరణ చట్టం తీసుకురావడంతో ఆ కమిటీల ప్రక్రియ ముగిసింది అని అన్నారు. కానీ మళ్ళీ కొత్తగా రోస్టర్ సవరణ కోసం మాలలు ఒత్తిడికి తలొగ్గి రేవంత్ సర్కార్ కమిటీని పునర్నిర్మాణ చేయడం దారుణమని అన్నారు. ఈ కుట్రలు ఆపకపోతే రేవంత్ సర్కార్ తగిన మూల్యం చెల్లించక తప్పదు అన్నారు. ఎస్సీ వర్గీకరణలో న్యాయమైన వాటా దక్కక నష్టపోయింది మాదిగలే అని అన్నారు.

మాలలకు జనాభా మించి రిజర్వేషన్లు లభించి లబ్ధి పొందాలని అన్నారు . అయినప్పటికీ రోస్టర్ సవరణ పేరుతో కుట్రలు కుతంత్రాలు చేయడం తగదని అన్నారు.కుట్రలుమాని ఐక్య ఉద్యమాలు ముందుకు నడపడానికి కుల వివక్షత నిర్మూలన కోసం, సామాజిక న్యాయం కోసం మాలలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. మాలల పట్ల సోదరత్వం , మానవత్వంతో ఎమ్మార్పిఎస్ వ్యవహరిస్తుందని అన్నారు

ఇక " ఎస్సీ వర్గీకరణ సాధన కోసం జరిగిన ఉద్యమంలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మాదిగ విద్యార్థులు పోషించిన పాత్ర చరిత్రాత్మకమైంది అని అన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేయడం సామాజిక బాధ్యతగా గుర్తించిన విద్యార్థి లోకానికి అభినందనలు.

అనేక ఏండ్లు కుల వివక్షతను పేదరికాన్ని పేదరికాన్ని అనుభవించిన మాదిగలు కుల వివక్షత మతవేర్పత వివక్షత లింగ వివక్షతలకు వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉంది అలాగే దేశంలో ఏళ్ల తరబడి కొనసాగు తున్నటువంటి సామాజిక ఆర్థిక రాజకీయ అసమానతలను నిర్మూలించుకోవాల్సిన బాధ్యత మాదిగల మీదనే ఉందనన్నారు అందుకోసం మాదిగలు ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీలను మరియు అగ్రకులాల్లోని పేదలను కలుపుకొని భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలని పిలిచారు పిలుపునిచ్చారు ఇక పాలకులకు విద్యారంగా సంక్షేమ పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి పాలకులు మారుతున్న కూడా సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదు ఎస్సి, ఎస్టీ, బీసీ మైనార్టీ పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అభ్యసించడం భారంగా మారిపోయిందని అన్నారు. విద్యా వ్యవస్థ నిర్వహణను ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసింది అలాగే ముఖ్యంగా అట్టడుగు కులాల విద్యార్థులకు ఆశ్రయ కేంద్రాలుగా ఉన్న సంక్షేమ హాస్టలను సమస్యల సుడిగుండంలోకి నెట్టివేసిందని అన్నారు కావున ఎంఎస్ఎఫ్ ఆధ్వ ర్యంలో అన్ని వర్గాల విద్యార్థుల కు కలుపుకొని విద్యారంగ సమస్య లు మరియు సంక్షేమ హాస్టల్లో సమస్య లు, ఇతర సామాజిక సమస్యల మీద భవిష్యత్తులో పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు .